


# ప్రేమలేఖ

ఇబ్రహీం

క్యాంటిన్‌లో కాఫీ త్రాగి, గేటు దగ్గర కిల్లీలు కొనుక్కుని, రోడ్డుమీద సిగరెట్ వెలిగించుకుని, తూర్పుగా బయలుదేరి, తిన్నగా పోస్టాఫీసుకు పోయి ఉత్తరాల కోసం చూసుకొని. ఆ దారినే పోయి ఆరు గంటల దాకా బాతాఖానీ వేసుకొని రాత్రి నుంచి రాబోయే పరీక్షలకు చదవడం గురించి నాలుగు సార్లు చర్చించుకొని, ఇక నుంచి జాగ్రత్తగా చదవాలని గట్టిగా తీర్మానించుకొని బలపరచడం, హాస్టల్ గురించి, ఓడిపోయిన మంత్రుల గురించి, అమ్మాయిలను గురించి ఇష్టమైన ఉద్దేశాలను వెలుపరించుకుని. రూమ్‌కు వచ్చి అన్నీ మర్చిపోవడం శంకర్‌కు. రవికి దినకృత్యాలు.

శంకర్‌కు రోజూ ఓ కవరో, కార్డో ఇవ్వడం, రవి అడక్కుండానే "నీకు ఉత్తరాలు లేవని" చెప్పటం పోస్ట్‌మాన్‌కు రోజూ మామూలే.

ఉత్తరాలు రాకపోవడం, అందరికీ వస్తూ ముఖ్యంగా తన రూమ్ మేటు శంకర్‌కు రోజూ ఉత్తరాలు రావటం, తనకు ఏనాడూ ఒక్క ఉత్తరం రాకపోవడం. అదీగాక శంకర్ రోజూ తనకు వచ్చే ఉత్తరాలు తనముందే చదవడం, అందులో ఏదో మహత్తు వున్నట్లు మళ్ళీ చదవడం. తనవైపు జాలిగా ఒక చూపు విసరడం మామూలే అయిన రవికి ఎలాగో ఉంది.

ఈ సారి రవి తనకు తానే తిట్టుకున్నాడు. కారణం తనకు మిత్రులు లేరు. కాని దురదృష్టవశాత్తు బంధువులంతా తను పుట్టకముందే చచ్చారు. ఇక ప్రేయసినుంచి వచ్చే లేఖలంటే అసలే ఆశేలేదు. పోనీ శంకర్‌లాగా డబ్బు పారేసి స్నేహితుల్ని

ఉత్తరాలు వచ్చేవారు ఉత్తరాలు రానివారిని చులకన చేస్తే వచ్చే ఉత్తరాయణం తిరుగుబాటు కథ?

సంపాదిద్దామంటే తనేమంత డబ్బుగలవాడుకాడు. అందువల్ల రవికి ఏం చెయ్యాలో బోధపళ్ళేదు. పోనీ! తన అడ్రస్‌కు తనే రాసుకుంటే? ఛా! అనుకున్నాడు. ఇక ఆలోచించలేక ఊరుకున్నాడు.

అంతటితో ఊరుకోక ఒకనాడు బీచ్‌లో శంకర్ "నీ కెప్పుడు ఉత్తరాలు రావేంరా?" అన్నాడు.

రవి బాధగా, "రావు" అన్నాడు.

"ఉత్తరాలు రావడంలో ఎంత అందం. ఆనందం ఉంటుందంటావ్! కాస్త మన వాళ్ళ మంచి చెడ్డలు తెలుస్తుంటాయ్! అదీగాక నాగరికతలో అదొక భాగమోయ్!" ఎంతో ఉత్సాహంగా అన్నాడు శంకర్.

"అసలు నాకు "నా" అనేవాళ్లు వుంటేగా ఉత్తరాలు రావడానికి? ఏకాకికి ఎవరు ఉత్తరాలు రాస్తారోయ్!" అందామనుకున్న రవి అలా అనలేకపోయాడు మళ్ళీ.

"అయినా ఉత్తరాలంటే నాకు చాల అసహ్యం!" మొహం వికృతంగా పెట్టి రవి అన్నాడు.

"అదే! వెనుకటికి నక్కకు ద్రాక్షపళ్ళు పుల్లగావున్నాయట!" హేళనగా అన్నాడు శంకర్.

రవి నవ్వి. సముద్ర తరంగాలవైపు చూస్తుండిపోయాడు. కొంత సేపటికి శంకర్ హఠాత్తుగా లేస్తూ "ఒరే! రవి! నే చెప్పేది వినరా! ఈసారి నా కొచ్చిన ఉత్తరం నువ్వు తీసుకో! దానికి బదులు నువ్వు నాకు ఐదు రూపాయలు ఇవ్వాలి ఈ ఒప్పందాన్ని ఒప్పుకుంటావా? ఎందుకంటే నీకు ఉత్తరాలు రాలేదన్న బాధ కొంతయినా తగ్గుతుంది ఏం?" అన్నాడు.

"ఎప్పుడు వచ్చే ఉత్తరం తీసుకో

వాలి!" రవి నెమ్మదిగా అన్నాడు.

ఈ నెల ఐదవ తారీఖున వచ్చే ఉత్తరం తీసుకో!" ఉత్సాహంగా అన్నాడు శంకర్.

"సరే ఇక పద" అంటూ లేచాడు రవి. ఇద్దరూ బయల్దేరారు. రూమ్‌కు వెళ్ళిన తర్వాత శంకర్‌కు ఐదు రూపాయలు ఇస్తూ రవి, "ఇవిగో! ఐదురూపాయలు. నీకొచ్చే ఉత్తరాలలో నేను కవరు మాత్రమే తీసుకుంటా! ఏం? ఇష్టమేనా?" అన్నాడు.

"ఓ! నీ యిష్టం!" ఐదు రూపాయల నోటు కేసి చూస్తూ బ్రహ్మాండంగా అన్నాడు శంకర్.

*  *  *

ఐదవతారీఖున ఇద్దరు సరిగ్గాసమయానికి పోష్టాఫీసుకెళ్ళారు. పోస్ట్‌మాన్ ఇచ్చిన ఒక కవరు, ఒక కార్డ్ తీసుకున్నాడు రవి.

"ఇదిగో! నేను కవరు తీసుకుంటున్నా! ఈ కార్డు నువ్వు తీస్కో!" అంటూ ఒక కార్డ్ శంకర్ కిచ్చాడు రవి.

కార్డ్ చదువుకొని సంతోషించాడు శంకర్. కాని మనసంతా రవి తీసుకున్న కవరు మీదే వుంది. అదీగాక కవరు గులాబీ రంగులో వుంది. దాన్నించి సెంటు వాసన ఘుమ ఘుమ లాడ్తోంది. శంకర్ మనసు మనసులో లేదు. కొంపదీసి అది ప్రేమలేఖ కాదుగదా! అదీగాక ఈ మధ్య రోజారాణి రోజూ తన్ను ఓరకంట చూస్తూ నవ్వసాగింది. రాణి కూడా అంతే! శంకర్ గుండె గంటకు వందసార్లు కొట్టుకోసాగింది. వెధవ ఐదు రూపాయల కోసం ఉత్తరం ఇచ్చినందుకు తన్ను తిట్టుకున్నాడు. ఆ కవరు ఎలాగైనా సంపాదించాలి! నీరసంగా రూమ్‌కు బయల్దేరాడు శంకర్. రూమ్‌లో రవి తనని చూసి చిన్నగా నవ్వాడు. దాంతో ముఖం పూర్తిగా పాలిపోయింది శంకర్‌కు, రవి మనస్సు మార్చమని నాలుగు భజగోవింద శ్లోకాలు మనసులో చదువుకున్నాడు శంకర్.

నెమ్మదిగా శంకర్ గొంతు సవరించుకుని పరోపకారి పోజు పెట్టి రవితో "ఇదిగో! రవీ! నీ డబ్బు తినటం చాల అన్యాయం. ఇదిగో నీ ఐదు రూపాయలు. నా కవర్ ఇచ్చేయరా!" నీరసంగా అన్నాడు.

"చూడు బ్రదర్ ఆడినమాట తప్పటం నా జీవితంలో లేదు. కాబట్టి నీ కోరిక తీర్చలేకపోతున్నా మన్నించు," గంభీరంగా అన్నాడు రవి,

"ప్లీస్! ఒక్కసారి ఆ కవరు చూపెట్రా!" అన్నాడు శంకర్.

"అబ్బే! లాభంలేదు" రవి మొండిగా, జాలిగా అన్నాడు.

శంకర్ అనుమానాలన్నీ దృఢపడ్డాయి. అది తప్పకుండా ప్రేమలేఖే! అనుమానం లేదు. అందుకేనేమో ఎంతమొత్తుకున్నా




లేపాక్షి గణపతి

చిత్రం : కె. రెడ్డెప్ప, తిరుపతి

కవర్ ఇవ్వటంలేదు. అయ్యో! ఎంతపని జరిగింది! వెధవ అయిదు రూపాయలు ఎంత పన్జేశాయి. ఇంతకూ అది ఎవరు రాశారో! రాణా లేక రోజారాణా? ఏమో? శంకర్ లోలోన బాధతో, ఆతృతతో మెలికలు తిరిగిపోసాగాడు.

"అయితే ఇవ్వవుట్రా?" ఆశగా అడిగాడు.

"లాభంలేదు బ్రదర్!" జాలీగా జవాబిచ్చాడు రవి.

కాలేజీలో ఈ రోజు రోజా తన్ని చూసి ముఖం మాడ్చుకుంది. జవాబు రాయలేదని కాబోలు! అవును. ప్రణయలేఖకు జవాబివ్వని ప్రియుడ్ని ఏ ప్రేయసి క్షమిస్తుంది. అయ్యో! బాధగా కణత నొక్కుకున్నాడు శంకర్.

కాలేజీలో పాఠం సరిగా వినడంలేదని లెక్చరర్ తనను చివాట్లు పెట్టి బయటకు గెంటేంచాడు. దీనికంతటికి కారణం ఆ కవరే? దాన్ని ఎలాగైనా సంపాయించాలి! అనుకున్నాడు శంకర్.

ఆ రాత్రి భోజనం చేయలేదు శంకర్. దాంతో శంకర్‌పై రవికి జాలి కల్గింది.

"సరే! ఆ కవరు ఇచ్చేస్తా! అయితే దానికి నేపెట్టే షరతులు అంగీకరించాలి!" అన్నాడు రవి.

శంకర్ ఎగిరి గంతేసి "ఏమిటవి! త్వరగా చెప్పు" ఆతృతగా అన్నాడు. రవి వేళ్ళు మడిచి లెక్కపెడ్తూ "ఒకటి! కవర్ కోసం 10 రూపాయలు చెల్లించడం; రెండోది ఆ కవర్ గురించి నాతో ఎప్పుడూ ప్రస్తావించ కూడదు!" అలా అయితే నీకా కవరు ఇచ్చేస్తా" అన్నాడు.

శంకర్ పది రూపాయలనోటు ఇవ్వడం, రవి దాన్ని రెప్పపాటులో జేబులో వేసుకొడం క్షణంలో జరిగాయి.

రవి పుస్తకంలోంచి గులాబిరంగుకవరు శంకర్ చేతుల్లో పెట్టాడు. దాన్ని పదిలంగా గుండెలకు హత్తుకున్నాడు శంకర్.

'అవును! దీన్ని నువ్వు విప్పలేదేంరా?' అనుమానంగా అడిగాడు శంకర్.

రవి చిన్నగా నవ్వుతూ "విప్పి చూడు! నీకే తెలుస్తుంది" అన్నాడు.

రవి "ఇక నీ యిష్టం! భోజనం చేస్తావో చెయ్యవో! నే వెళ్తున్నా" అంటూ బయటికెళ్ళాడు.

శంకర్ ఆతృతగా కవర్‌పై డేట్‌స్టాంప్, అడ్రసు చూశాడు. అయిదవ తారీఖు ముద్ర వుంది. అడ్రస్ తనదే! ఎవరో అయితేనేం అది తప్పకుండా స్త్రీ రాసిందే! అనుమానం లేదు! వాసన చూశాడు. ఆహా! ఏమి సువాసన! తప్పకుండా ఇది ప్రేమలేఖే! ఆనందంతో శంకర్ ఉబ్బి తబ్బిబ్బు అయ్యాడు.

వణుకుతున్న చేతుర్తో కవర్ విప్పాడు.

రూమ్ : × × ×
హాస్టల్ : 15

ప్రియ మిత్రమా!

నీకు ఉత్తరాలు వస్తే రావచ్చు. కాని నాకు రాలేదని నన్ను హేళనగా చూశావ్! "కందకు లేని దురద కత్తిపీటకెందుకన్నట్లు" నాకు లేని బాధ నీకెందుకు? ఇతరులను హేళన చేస్తే నీకొచ్చే లాభం ఏమిటి? కాబట్టి ఇక జాగ్రత్తగా మసలుకో!

పోయిన డబ్బు ఎలాగు పోయింది. కాని, ఇతరులపై కాస్త సానుభూతి చూపడం నేర్చుకో!

నీ ధన నష్టానికి ఇదే నా సానుభూతి!

గమనిక. ఉదయం 7—30 కు నీకు కేంటిన్‌లో పార్టీ ఇస్తాను నీ డబ్బుతో!

నీ మిత్రుడు
రవి. ★

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగవ
చిన్నదై అపసుర కాలమంత
అసంతృప్తి, శుక్లనష్టము,
నపుంసకత్వము, హెర్నియా,
చర్మవ్యాధులు, పోష్టు ద్వారా
కూడా వైద్యం చేయబడును.
వరిబీజము(బుడ్డు), మూత్ర వ్యాధులు అపరేషన్
లేకుండ..రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.